# ఒక అసమర్థుని కథ


రచన :
శ్రీ బి. భీమేశ్వరరావు.

"మోసం! దగా! అన్యాయం!" క్లాత్ షాప్ మెట్లుదిగి రోడ్డుమీద వెళ్తుంటే ట్రాఫిక్ వడ్డి గట్టిగ అరచి షాప్ యజమాని చేసే అక్రమాన్ని అందరికీ తెలియ జేయాలనుకున్నాడు వెంకట్రావు మాష్టారు. కాని తెలియ పర్చే ధైర్యమూ సాహసమూ కరువయ్యాయి. మీదు మిక్కిలి అతి వినయంతో, శాంతస్వభావమే తన జీవన ధర్మంగా "అఁ అఁ అలాగా! మీరు పద్దురాయక పోయినా నేను మాత్రం ఇంటి ఖర్చు వెచ్చాల పుస్తకంలో ఏ నెల కానెల ఎంత జమ చేసేది రాసి ఉన్నాను. మరొక సారి ఆ పుస్తకం చూస్తాను లెండి", అని, కాస్సేపాగి మళ్ళీ అదే శాంత స్వరంతో "నిన్న సాయంత్రం ఆ పుస్తకం చూశాను, నూట యిరవై రూపాయలు చెల్లిస్తే పూర్తిగా బకాయి తీర్చడం జరుగుతుందని అనుకున్నాను. కాని మీరిప్పుడు యింకా బాకీపడి వున్నట్టంటున్నారు' అని అన్నాడు.

షాపు యజమాని జాడీశం వెంకట్రావ్ మాష్టారిచ్చిన నూట యిరవై రూపాయలు గల్లా పెట్టెలో ఉంచి, 'మాష్టారూ! మీరు గాబరాపడకుండా గుర్తు చేసుకోండి. మొత్తం మీరు తీసుకున్న బట్టలు విలువ తొమ్మిది వందల ఏభై నాలుగు రూపాయలు. ఒకసారి రెండువందల ఏభై, ఇంకొకసారి నూట ఏభై, మరొక పర్యాయం నూట ఏభై జమచేశారు. నాకు బాగానే గుర్తుంది. ఇంకా మీరు మూడు వందల డెబ్భై రూపాయలు కట్టవలసి ఉంది. ఇందాక మాటల్లో మీరేదో పుస్తకంలో జమ చేసినట్టు రాశారని అంటున్నారు. పరాకుగా రెండుసార్లు రెండు వందల ఏభయ్యేసి రూపాయలు జమచేసినట్టు రాసేసి వుండవచ్చు. దానికేముంది లెండి? పరాకుమానం సహజం. నేనేమీ అనుకోను. మిగతా బాలన్సు మాత్రం రెండు వాయిదాల్లో తీర్చేయండి' అని అంటూ అతడికేసి పురుగును చూసినట్టు చూశాడు.

వెంకట్రావ్ మాష్టారు ఆ చూపును భరించలేక పోయాడు. జాడీశం కెదురుగ కూర్చోడం ముళ్ళ కంప మీద కూర్చున్నట్టనిపించింది అతనికి. మొదటి సారి జమచేసిన రోజు గుర్తుకొచ్చింది. తనిచ్చిన రెండువందల ఏభై రూపాయలు గల్లా పెట్టెలో పడేసుకొని రసీదు యివ్వకమున్న తనవైపు అమిత గౌరవ భావంతో చూచి జాడీశం 'మాష్టారూ! మీరు సత్య హరిశ్చంద్రునంటి వారని మీ మాష్టర్ల వల్ల విన్నాను. మీరు అబద్ధమాడతారా, ఏఁవిటి? ఆ పాటి నమ్మకం మీ మీదుండదా. ఎందుకు లెండి రసీదు మీకంత విలువగా వుంటే అంత యివ్వండి ప్రతి నెలాను మీ లాంటి మనుష్యుల్ని నమ్మే సంస్కారం పూర్వజన్మ సుకృతం వల్లనేమో యింకా వుంది' అని, ఎదురుగా నున్న విశ్వరూప పటం కేసి చూసి చేతులు జోడించాడు. తను ఆ సమయాన అతడు చాల గౌరవకరమైన వ్యక్తి అని నమ్మగలిగాడు. అతడు గోల్డ్ స్పాట్ ఆఫర్ చేస్తే, తీసుకోకపోతే అతడిని అవమాన పర్చినట్టు అవుతుందని తీసుకున్నాడు. అటువంటి పెద్దమనిషిగా వ్యవహరించిన జాడీశం సమయం చూసి ఎంతదెబ్బ తీశాడు. ఎక్కువగా ఆలోచించ లేకపోయాడు. శరీరమంతా నిస్సత్తువయింది.

గుండె దిటవు చేసుకొని మెల్లగా షాపు నుండి బయట పడ్డాడు వెంకట్రావ్. తాపీగా రోడ్డుమీద నడుస్తూ ముందుకు పోతున్నాడు. మళ్ళీ గజిబిజి ఆలోచనలు చుట్టు ముట్టాయి. పట్టెనామాలతోను, నిత్యం తల మీద అక్షతలతోను, చెవి సందుల పువ్వులతోను కనిపిస్తుండే జాడీశం నాలు పోగుల్తో పీక నులిమే సాష్ట విలన్‌లా గోచరిస్తున్నాడు. ఎంత మోసం చేశాడు?! ఎంత అన్యాయానికి ఒడిగట్టుకున్నాడు?! మళ్ళీ ఎంత చక్కగా సమాజంలో పెద్ద మనిషిలా నటిస్తున్నాడు? అతడి గుట్టు రట్టు చేయాలి. అతని బండారం బయట పెట్టాలి. ముందుగా తన కొలీగ్సుకి విషయం చెప్పి వాళ్ళ దృష్టిలో అతని పెద్దరికాన్ని తీసి పారేయాలి. తరువాత కనిపించే ప్రతివాడికీ యీ తతంగమంతా వివరంగా చెప్పి అతనికి సమాజంలో పైసా విలువ లేకుండా చేయాలి. వీలుంటే ఒక బహిరంగ సభ కూడ ఏర్పాటు చేయాలి. అందులో శ్రీశ్రీశ్రీ వెంకట్రావు మాష్టారు




ముఖ్య అతిథి మరియు ముఖ్య ఉపన్యాసకుడు. తన ఉపన్యాసం విన్నాక సభికులందరు ఉద్రేకం చెందక తప్పదు. ఉన్నతంగా వాళ్ళంతా జాడీశం షాపుకి పోయి, 'నీకేం పట్టింది వికారం! ఎవరూ దొరకలేదా మోసం చేయటానికి. పాఠం వెంకట్రావు మాష్టారే నీకు దొరికారా? దైవ చింతనతో అతనూరుకున్నాడు. అతడే గాని తలుచుకుంటే నిన్నూ నీ కుటుంబాన్ని కూడ సర్వనాశనం చేయించగలడు. చేసేటని ఆడ్డదిడ్డముని ఒప్పను కాని అతనివాళ్ళ మీద పడు' అని అంటారు.

అప్పుడు జాడీశం తలబిరుసుతో ఏదేదో ప్రేలతాడు. సహనం కోల్పోయి ప్రజలంతా అతని తలమీదున్న కొద్దిపాటి జుత్తును, జుత్తు మీదున్న కొద్దిపాటి అక్షతలను లాగిపీకేస్తారు. చెవి ప్రక్కనున్న పువ్వును తీయబోయి చెవిగూబనే తీసిపారేస్తారు. అప్పుడు జాడీశం మెగ్రో క్రోమునిగోల చేస్తుంటే యింకా ఏడిపించడానికి పిల్లకాయలు అతని తలకాయ మీద డిప్పకాయలు వేస్తుంటారు రోడ్డున పోతున్న జనం ఆ వింత చూసి 'జాడీశం గాడికి అంతేకావాలి, అంతేకావాలి' అని గెంతుతారు తన కప్పుడు బలేసరదా వేస్తోంది ఉత్సాహంతో గెంతుతాను, గెంతి అతని మీద కూర్చొని 'ఇప్పుడు తెలిసొచ్చిందా నా ప్రతాపం! అహ్హహ్హా' అని గుండెపై దబదబ బాదుతుంటాడు. 'అమ్మోయ్ రక్షించడి! రక్షించండి' అని అతను అరుస్తాడు. తను అతన్ని వదలడు, ఇంకా గట్టిగా బాదుతుంటాడు. చేతులు విరిగినా ఫర్వాలేదు. అతన్ని సర్వనాశనం చేసేయాలి. చంపేయాలి. అందుకే యింకా బాదాలి, ఇంకా బాదాలి'.

చుట్టూరగోల ఎక్కువయ్యేసరికి వెంకట్రావ్ భావనాలోకం నుండి ఊడిపడాడు. తను ఒక బక్కచిక్కిన మనిషిమీద కూర్చొని ఉన్నాడు. అతని చొక్కా కాలర్ తన చేతిలో ఉంది. మెగ్రో క్రోమని అరుస్తున్నాడు ఆ బక్కచిక్కిన మనిషి.

వెంకట్రావ్ త్రుళ్ళిపడ్డాడు, సిగ్గుతో శరీరం కుంచించుకు పోయింది. ఒకరిద్దరు తనపై చేయి చేసుకోనే సరికి మిగతా వారు 'వదిలెయ్యండి. పిచ్చోడేమో' అని

అడ్డొచ్చారు. సిగ్గుతో సగం చచ్చి తలెత్తకుండానే ఇంటికి చేరుకున్నాడు వెంకట్రావ్.

మర్నాడు ఉదయం స్కూల్‌కి వెళ్ళాడు తోటి మాష్టార్లతో జాడీశం మోసం చేసిన సంగతి చెప్పేడు. అందరూ తనదే పొరపాటన్నట్టు చూశారు. ఇంకా వాళ్ళదగ్గరుంటే జాడీశం మీద పొగడ్తలు వినక తప్పదు అందుకే గబగబ తన తరగతి గదికి వెంకట్రావ్ వెళ్ళిపోయాడు. పిల్లలకు పాఠం అన్యమనస్కంగా ప్రారంభించేడు. బోర్డ్ మీద హైడ్రాజీవి యొక్క బొమ్మగీయ తలపి వచ్చింది. చాక్ పీస్‌తో బోర్డ్ మీద కొన్నిగీతలు గీస్తున్నాడు. వాటిని చెరుపుతున్నాడు. మళ్ళా గీస్తున్నాడు ఎట్లాగో అయిదు నిముషాలకి బొమ్మ పూర్తి అకారంతో భాగాలు కూడా సూచించాడు.

గోల అంతలో ప్రారంభమయింది. చివరిబెంచుల్లోని పిల్లలు కేరింతలు కొడుతున్నారు. కొంతమంది సినిమా హాలులో నేల క్లాసు నుండి వచ్చే యీలల్లాంటి వాటిని అనుకరిస్తున్నారు. బొమ్మను పూర్తి చేసిన వెంకట్రావ్ చిరాకుపడుతూ 'ఇప్పుడేమయింది?' అన్నాడు. వెంటనే ఒక కుర్రోడు వేది 'మాకేమి అవ్వటం లేదు, మీకే పిచ్చి పట్టినట్టుంది! హ్వా హ్వా హ్వా!' అని నవ్వడం ప్రారంభించేడు. వెంకట్రావ్‌కి ఒళ్ళు మండింది. కోపంతో వూగిపోతూ, 'యూ... స్కాండ్రల్!' అని చేతిలోని డస్టర్ని ఆ అబ్బాయికేసి విసిరేడు. ఇంకా విసరడానికి చేతిలో ఏమి లేకపోయింది వెంటనే టేబిల్ పై ఉన్న సైన్స్ రికార్డు పుస్తకాలను తీసి కసి కొద్దీ విసరడం ఆరంభించాడు. కొన్ని పుస్తకాలు ఆ అబ్బాయి ప్రక్కనున్న విద్యార్థులకు కూడా తగులుతున్నాయి. విద్యార్థులలో కలకలం ఎక్కువయింది. ఆతృతతో తరగతిగది నుండి బయటపడడానికి ప్రయత్నిస్తున్నారు బెత్తాం పట్టుకొని వాళ్ళనెటూ పోనీయకుండా వెంకట్రావ్ వీర విహారం చేస్తున్నాడు. దాంతో భీతిల్లిపోయి విద్యార్థుల్లో కొందరు హాహాకారాలు చేస్తుంటే మరికొందరు బెంచీలపై పెద్ద చప్పుళ్ళు చేస్తూ పెంకులెగిరేటట్టు అరుస్తున్నారు. వాళ్ళలో వాళ్ళకి త్రొక్కిసలాట కూడ ఆరంభమయింది.

హెడ్ మాష్టర్ ఏమయిందన్న గాబరాతో అక్కడికి వచ్చాడు పరిస్థితి చూసి తోక త్రొక్కిన పామయ్యేడు. స్కూలంతా దద్దరిల్లేటట్టు 'స్టాప్ యువర్ బిజినెస్!' అని అరిచేసరికి తరగతిగదంతా ఒక్కమారు సద్దుమణిగింది.

వెంకట్రావ్ మాష్టార్ని తీక్షణంగా చూసి హెడ్ మాష్టర్ అడిగాడు 'వ్వాట్ హేపెండ్ మిస్టర్ వెంకట్రావ్?'

'ఏమీ లేదు హైడ్రా పిక్చర్ బోర్డ్‌పై వేసే సరికి





కావలెను

మా చే తయారు చేయబడు నూలు మరియు సిల్కు జంకాళాలు, నూలు బెడ్ షీట్లు, సిల్కు మరియు నూలు చీరెలు వగైరాలకు ఆర్డరు బుక్ చేయుటకు ఏజెంట్లు కావలెను. ధారాళమైన కమిషన్ ఇవ్వబడును.

: వివరములకు :

Phone: 558

**Sri Gangadharan Textiles**

P. B. No. 78 :: BHAVANI - 638 302.

గాడిద ప్రారంభించారు' వెంకట్రావ్ మాస్టారి సమాధానం.

అంతలో దస్తర్ దెబ్బతిన్న స్టూడెంట్ బెంచీ నుండి లేచి నిలబడ్డాడు. 'బోర్డ్ మీద అతనే బొమ్మ గీశారో చూడండిసార్!' అని అన్నాడు.


ఒక్కక్షణంలో వెంకట్రావ్ మాస్టారు హెడ్ మాస్టారు బోర్డుకేసి తిరిగారు. ఒక దిగంబరుని బొమ్మ చాల అసభ్యంగా చిత్రించబడింది. ముఖంపై కట్టి నామాలు, తలపై కొద్దిపాటి జుత్తు, ఆపైన జెండాపై కపిరాజులా పిలక, పిలక మధ్య పువ్వు, ఆపైన జాడీశం అన్న పలీక శీర్షిక. వెంకట్రావ్ ముఖం చిన్నబోయింది. గుండెలు దడదడ లాడాయి. తాను చేసిన పని ఎంత నీచమయిందో ఊహించాడు. అవమానంతో క్రుంగిపోతూ 'ఎక్స్‌క్యూజ్ మి సార్!' అని హెడ్ మాస్టర్తో అంటూ గబగబ రెండు చేతుల్తో బొమ్మ చెరిపేశాడు.

హెడ్‌మాస్టర్ వెంకట్రావ్ వైఖరిని అసహ్యించుకున్నాడు. విద్యార్థుల ఎదుట ఇంగ్లీషులో తిట్టి పోశారు. విద్యార్థులను కూడా అల్లరిచేయకండని హెచ్చరించి తన రూమ్‌కి వెళ్ళిపోయాడు.

వెంకట్రావ్ మాస్టారికి తల తిరిగినట్టయింది. ఒక్క క్షణం కూడా తరగతి గదిలో ఉండలేక పోయాడు. పరుగులాంటి నడకతో హెడ్ మాస్టర్ రూమ్ చేరుకున్నాడు. హెడ్ మాస్టర్ ముందు నిల్చొని, 'పార్డన్ మి సర్! ఈ రోజు నా మనసేమి బాగాలేదు. నా సర్వీస్‌లో ఇటువంటి పొరపాటిక జరగదు' కాస్సేపు ఎందుకో మాట్లాడకుండా ఉండిపోయాడు. తరువాత టేబిల్‌పై ఉన్న ఒక కాగితం తీసి లీవ్ గ్రాంట్ చేయుమని రాసి ఆ కాగితం టేబిల్ మీద పడేసి వణకుతున్న గొంతుతో అన్నాడు. 'ఈ రోజున మరి స్కూల్లో ఉండలేను, ఇంటికి వెళ్ళిపోతాను'.

(సశేషం)

♦♦♦



మేలైన పొగాకుతో, అత్యుత్తమమైన ఆకులతో, నిపుణులైన పనివాళ్ళచే తయారు చేస్తున్నాము

మల్లిస్సేరి బీడీలు

అత్యుత్తమమైనవని లక్షలాది ప్రజలు వాడుతున్నారు.




Grams : "Mallisseri" Phone : 24031

Mallisseri Beedi Works

SULLIVAN STREET, COIMBATORE - 641 001.